# ఘనంగా పుట్టినరోజు వేడుకలు



చేవెళ్ల జూలై 06 (వుదయం) చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్ జన్మదిన వేడుకలు మొయినాబాద్ మండలంలోని అజిత్ నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భారత్ ముఖ్య అతిథిగా పాల్గొని శివశంకర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై శివశంకర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో 50% రాయితీ కల్పించాలి



మర్రిగూడ, జూలై 06 (వుదయం ప్రతినిధి): జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని మర్రిగూడ ప్రెస్‌క్లబ్ కోరింది. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు రఘుమయ్య, ముత్యాలు, శ్రీనివాస్, నాగరాజు, వెంకటేష్, ఆంజనేయులు, లింగస్వామి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్థివదేహానికి నివాళులర్పించిన తాటి



దమ్మపేట జులై 6 (వుదయం ప్రతినిధి ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో సీనియర్ పాత్రికేయులు అడపా లచ్చయ్య దొర మాతృమూర్తి అడపా పుష్పావతి స్వర్గస్తులవుగా వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు..

# మాజీ అధ్యక్షుడికి కృతజ్ఞతలు.. నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు



మునగాల జులై 06 ( వుదయం):- మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గత ఐదు సంవత్సరాలుగా బాధ్యతాయుతంగా పనిచేస్తూ పార్టీ బలోపేతం మరియు గెలుపు కోసం విశేష కృషి చేసిన కొప్పుల జైపాల్ రెడ్డి ని సోమవారం కలకోవ గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులు పనస శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా, మునగాల మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన నిస్వార్థపరుడు, స్నేహశీలి కాసర్ల కోటయ్య ని కూడా గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు యలక నరేందర్ రెడ్డి, కలకోవ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పనస శంకర్, కలకోవ గ్రామ బీఎల్ఏలు దొంగరి అప్పారావు, చిర్ర శ్రీనివాస్, సీనియర్ నాయకులు పనస అంజయ్య, పనస సింహనాద్రి, మహిళా సంఘం నాయకులు గుండు భద్రమ్మ, పనస లక్ష్మి, రాచకొండ సైదమ్మ, మునగాల మండల గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఇదారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, పార్టీ అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# సూర్యాపేట ట్రాఫిక్ ఎస్సై సాయిరాం కు సీసీఎస్ బదిలీ

## ప్రజల మన్ననలు పొందిన అధికారిగా గుర్తింపు



సూర్యాపేట జులై 6; వుదయం ప్రతినిధి సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సైగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందిన ఆర్. సాయిరాం ను సీసీఎస్ కు బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ నరసింహ ఉత్తర్వులు జారీ చేశారు. సాయిరాం ట్రాఫిక్ ఎస్సైగా ఉన్నంత కాలం లిట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, అవగాహన కార్యక్రమాల్లో అహర్నిశలు శ్రమించారు. స్కూల్, కాలేజీ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, పీక్ అవర్స్ లో ట్రాఫిక్ క్లియర్ చేయడంలో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయం. "కఠినంగా ఉంటూనే, వల్ల సాయిరాం అధికారులతో పాటు సామాన్య ప్రజల్లో కూడా ఎంతో మంచి పేరు వచ్చింది. ప్రతి చిన్న సమస్యను స్పందించి పరిష్కరించే తీరుతో ఆయన ప్రజలకు చేరువయ్యారు. ఆయన స్థానంలో సీసీఎస్ లో విధులు నిర్వహిస్తున్న బి. యాదవేందర్ రెడ్డి సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టనున్నారు. సాయిరాం బదిలీతో పట్టణ ప్రజలు కొంత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే కొత్త బాధ్యతల్లో కూడా ఆయన ఇదే స్ఫూర్తితో సేవలు అందిస్తారని అధికారులు, ప్రజలు ఆశిస్తున్నారు.

# ఆరుద్ర పురుగులు కనిపించడం తగ్గిందా..?



చర్ల, జూలై 6 (వుదయం ప్రతినిధి): ఒకప్పుడు గ్రామాల్లోతొలకరి వర్షాలకు సంకేతంగా భావించే ఆరుద్ర పురుగులు కనుమరుగవడానికి పురుగుమందుల వినియోగం, వాతావరణ మార్పులే ప్రధాన కారణాలు అంటున్న పర్యావరణ ప్రేమికులు. గ్రామీణ ప్రాంతాల్లో తొలకరి వర్షాలు కురిసిన అనంతరం నేలపై కనిపించే ఎర్రటి ఆరుద్ర పురుగులు ఒకప్పుడు ప్రతి గ్రామంలో దర్శనమిచ్చేవి. పెద్దలు వీటిని మంచి వర్షాలకు సంకేతంగా భావించేవారు. అయితే గత కొన్నేళ్లుగా అనేక ప్రాంతాల్లో ఈ పురుగులు కనిపించడం గణనీయంగా తగ్గిపోవడంతో ప్రకృతి ప్రేమికులు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శాస్త్రీయంగా ఆరుద్ర పురుగులు నేలలో నివసించే సూక్ష్మ జీవులు. తొలి వర్షాలతో నేలలో తేమ పెరిగినప్పుడు మాత్రమే ఇవి బయటకు వస్తాయి. సాధారణంగా జూన్––జూలై నెలల్లో, ముఖ్యంగా ఆరుద్ర కార్తె సమయంలో ఎక్కువగా కనిపిస్తాయి. గ్రామీణ సంప్రదాయంలో ఆరుద్ర పురుగులు ఎక్కువగా కనిపిస్తే ఆ ఏడాది మంచి వర్షాలు పడతాయని, కనిపించకపోతే వర్షాభావం ఉంటుందని నమ్మకం ఉంది. అయితే దీనికి శాస్త్రీయ ఆధారాలు లేవని నిపుణులు చెబుతున్నారు. వీటి ఉనికి ప్రధానంగా నేల తేమ, ఉష్ణోగ్రత, తొలి వర్షాల పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని, వాటిని చూసి వర్షాలను ఖచ్చితంగా అంచనా వేయడం సాధ్యం కాదని స్పష్టం చేస్తున్నారు. ఇటీవలి కాలంలో వ్యవసాయంలో అధికంగా పురుగుమందుల వినియోగం, రసాయన ఎరువుల ప్రభావం, నేల కాలుష్యం, అడవుల నరికివేత, సహజ ఆవాసాల నాశనం, వాతావరణ మార్పులు, నేల తేమ తగ్గడం వంటి కారణాలతో ఆరుద్ర పురుగుల సంఖ్య క్రమంగా తగ్గుతోందని పర్యావరణ నిపుణులు పేర్కొంటున్నారు. ఆరుద్ర పురుగులు నేలలో ఉండే కొన్ని హానికర కీటకాలను ఆహారంగా తీసుకోవడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. అందువల్ల వీటి సంరక్షణకు సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రకృతిలో చిన్న జీవుల అదృశ్యం కూడా పర్యావరణ మార్పులకు సంకేతమని, జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని వారు పిలుపునిస్తున్నారు.

# మౌళిక వసతుల్లేక సమస్యల వలయంలో రాళ్లాపురం పాఠశాల

వంటశాల లేక మధ్యాహ్న భోజనానికి ఇబ్బందులు



చర్ల, జూలై 6: (వుదయం ప్రతినిధి) చర్ల మండలంలోని తిప్పాపురం గ్రామపంచాయతీ పరిధిలోని రాళ్లాపురం ప్రభుత్వ పాఠశాల మౌళిక వసతుల కొరతతో సమస్యల వలయంలో చిక్కుకుపోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల కోసం నిర్మిస్తున్న మరుగుదొడ్ల పనులు ప్రారంభ దశలోనే నిలిచిపోవడంతో అవి అసంపూర్తిగా మిగిలిపోయాయని గ్రామస్తులు పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా, పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండేందుకు ప్రత్యేక వంటశాల లేకపోవడంతో మరో ప్రాంతంలో భోజనం తయారు చేసి పాఠశాలకు తీసుకురావాల్సి వస్తోందన్నారు. వేడివేడిగా ఉన్న అన్నం, కూరలను దూరం నుంచి మోసుకువచ్చే క్రమంలో పలుమార్లు కిందపడి గాయపడిన ఘటనలు కూడా జరిగాయని తెలిపారు. వర్షాకాలంలో ఈ పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని, బురదలో నడుచుకుంటూ ఆహారాన్ని మోసుకురావడం ప్రమాదకరంగా మారిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల ప్రాంగణంలో కనీసం చిన్న రేకుల షెడ్‌ను ఏర్పాటు చేయడంతో పాటు, అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించి సురక్షితమైన విద్యా వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# భూ సమస్యలపై నిర్లక్ష్యం వద్దు.. తక్షణమే పరిష్కరించండి: ఆర్డీవో శ్రీదేవి




చండూరు, జూలై 6 (వుదయం): డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి ఐదు భూ సమస్యల దరఖాస్తులు అందినట్లు ఆర్డీవో శ్రీదేవి తెలిపారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ భూ సమస్యలపై ఆర్డీవోకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు త్వరితగతిన పరిశీలించి, చట్టపరిధిలో వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (సా=) ప్రక్రియపై అధికారులతో ఆర్డీవో సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా సవరణలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిబంధనల ప్రకారం ఓటరు నమోదు, మార్పులు చేర్పుల ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యంపీ బలరాం నాయక్ మర్యాద పూర్వకంగా కలిసిన విజయ్ నాయుడు

చర్ల, జూలై 6: (వుదయం ప్రతినిధి) చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు సోమవారం యంపి బలరాం నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. భేటీలో చర్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ పరిస్థితులు, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలు, స్థానిక అభివృద్ధి కార్యక్రమాలపై విజయ్ నాయుడు ఎంపీతో విస్తృతంగా చర్చించారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయాలని ఎంపీ బలరాం నాయక్ సూచించినట్లు తెలిపారు. చర్ల మండల అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చిన విజయ్ నాయుడికి ఎంపీ బలరాం నాయక్ సానుకూలంగా స్పందించారు.

# నాలుగో వార్డులో పారిశుద్ధ్య సమస్య పరిష్కారం



జిన్నారం జులై 6(వుదయం ప్రతినిధి)
జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో నెలకొన్న మురుగునీటి సమస్యలపై స్థానిక నాయకులు రాజేందర్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు సోమవారం వార్డులోని డ్రైనేజీ పొంగిపొర్లడంతో రోడ్డుపై నీరు నిలుస్తోందని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు సొంత నిధులతో డ్రైనేజీ సమస్యను పారిశుద్ధ్య కార్మికులతో మరమ్మత్తులు చేపట్టి శుభ్రం చేయించారు. పరిసరాలు రోడ్లను శుభ్రంగా తీర్చిదిద్ది ప్రజల ఇబ్బందులను తొలగించిన నాయకుడికి స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# జిన్నారంలో ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



జిన్నారం జులై 6(వుదయం ప్రతినిధి)
జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో జన సంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసే ఘనంగా నివాళులర్పించారు. స్వతంత్ర భారతావానికి శ్యాం ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సింగ్ రావు రాజేందర్ రెడ్డి రాజిరెడ్డి సుధాకర్ శ్రీనివాస్ యాదగిరి చిత్తారి యాదవ్ శ్రీనివాస్ యాదవ్ అశోక్ లక్ష్మణ్ యాదగిరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాసలమర్రిలో అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసలమర్రి గ్రామంలో సోమవారం ఉదయం ప్రభుత్వం విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, సంబంధిత అధికారుల తో కలిసి మార్నింగ్ వాక్ నిర్వహించి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించారు. ఇంకా నిర్మాణం ప్రారంభం కాని ఇళ్లకు సంబంధించిన కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని, లబ్ధిదారులతో సమన్వయం చేసుకుని వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి, పనుల్లో జాప్యానికి తావు లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేలా అన్ని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. గ్రామంలో చివరి దశలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణాన్ని పరిశీలించి, మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అలాగే గ్రామంలో తాగునీరు, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలపై కూడా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు ఎక్కడా లోటు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటం

కార్మికులకు అండ ఏఐటీయూసీ జెండా..
ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్..

కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం రాజిలేని పోరాటాలు చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. సోమవారం రోజున భువనగిరి పట్టణంలోని రాఘవేంద్ర కన్వెన్షన్ హాల్లో జరిగిన ఏఐటీయూసీ భువనగిరి మండల 5వ మహాసభకు ఇమ్రాన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర పాలకులు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించడం వల్ల మారిన కార్మిక చట్టాల నేపథ్యంలో శ్రమ దోపిడీ పెరుగుతుందని అన్నారు. పాలక వర్గాలు కార్పొరేట్ శక్తులకు తొత్తుగా మారాయని, అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు ఇప్పుడు కనుమరుగై మోడీ సర్కార్ కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయని ఆయన ఆరోపించారు. ఎన్డీఏ పాలనలో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో యాజమాన్యాల క్రింద కార్మికులు బానిసలుగా పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. మోడీకి కార్పొరేట్ల రక్షణ తప్ప కార్మిక సంక్షేమం తెలియదని ఆయన తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రపంచీకరణ, మతోన్మాదం, కార్మిక చట్టాల సవరణ ఇప్పుడు –అత్యంత వేగంగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని దీనిని ప్రతిఘటించేందుకు సమరశీల పోరాటాలకు కార్మిక – వర్గం సిద్ధం కావాలన్నారు. 44 కార్మిక చట్టాలను సవరణ చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకు రావడం కార్మికులకు శాపంగా మారాయని అన్నారు. పాలకులు కార్మికులను కాదని యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నాయని శ్రమకు తగిన వేతనం ఇప్పించడంలో విఫలమవుతున్నాయన్నారు. గతంలో కార్మిక చట్టాలు అత్యంత పదునుగా ఉండడంతో శ్రమకు తగిన రీతిలో కాకపోయినా కనీసం సగమైనా వేతనం లభించేదని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. కార్మికుల సంక్షేమాన్ని చూడాల్సిన పాలకులు యాజమాన్యాల సంక్షేమాన్ని చూస్తున్నారని యాజమాన్యాలకు వేల కోట్ల రాయితీలు ప్రకటిస్తున్నా ప్రభుత్వాలు కార్మికుల గురించి ఆలోచించడం లేదన్నారు. పాలకులు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధాం కావాలని పిలుపునిచ్చారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుంతుంటే అదుపు చేయడంలో పాలకులు విఫలమయ్యారని, ధరలు పెరగడం వల్ల కార్మికులు మధ్యతరగతి వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటా లకు సిద్ధం కావాలని అన్నారు. పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు పెంచడం వలన పేద మధ్య తరగతి వర్గాలు తీవ్ర ఇబ్బందుకు ఎదుర్కొంటున్నారని అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### ఆన్‌లైన్ పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశం



సూర్యాపేట జూలై 6; వుదయం ప్రతినిధి ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. అధికారులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 76 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు. వాటిలో భూ సమస్యలకు సంబంధించినవి 43, డీపీఓ 5, మున్సిపాలిటీ 5, డిడబ్ల్యుఓ 4, మిగిలిన 19 దరఖాస్తులు వివిధ శాఖలకు చెందినవి ఉన్నాయి. వాటిని పరిష్కారానికి సంబంధిత శాఖలకు పంపించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజు, జడ్.పి.సిఇఓ శిరీష, డీపీఓ యాదగిరి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, పిడి హౌసింగ్ సిద్ధార్థ్, డిఎఫ్ఓ దామోదర్ రెడ్డి, సిపిఓ కిషన్, డిఇఓ అశోక్, సంక్షేమ అధికారులు నరసింహారావు, దయానంద రాణి తదితర జిల్లా అధికారులు హాజరయ్యారు.

# గ్రీవెన్స్ డేలో బాధితుల ఫిర్యాదులు

### స్వీకరించిన ఎస్పి నరసింహ
### ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం వద్దు
### అధికారులకు ఎస్పి ఆదేశాలు



సూర్యాపేట జులై 6; వుదయం ప్రతినిధి సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ బాధితుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలపై ఫిర్యాదులతో ఎస్పి ని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి ప్రతి ఒక్క బాధితుడి సమస్యను ఓపికగా విన్నారు. వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ ఎప్పుడూ అందుబాటులో ఉంటుంది ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి నరసింహ తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రమాదాల నివారణకు పోలీసుల చొరవ..!

### మూగజీవాలకు భద్రతా బంధం..!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 6 ( వుదయం ప్రతినిధి) టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై రాత్రి వేళల్లో ఆవులు రోడ్డుపై పడుకోవడం, అటు ఇటు సంచరించడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా చీకటి సమయంలో ఈ మూగజీవులు స్పష్టంగా కనిపించకపోవడంతో రోడ్డు ప్రమాదాలకు అవకాశం ఏర్పడుతోంది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె.రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బుచ్చి రాములు, వెంకటేశ్వర్లు , లచ్చు, జైత్రం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. జాతీయ రహదారిపై సంచరిస్తున్న ఆవుల కొమ్ములు, మెడలకు రేడియం స్టిక్కర్లను అతికించారు. దీంతో రాత్రి సమయంలో వాహనాల హెడ్‌లైట్ల వెలుతురులో ఆవులు దూరం నుంచే స్పష్టంగా కనిపించి ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు పశువుల యజమానులు తమ పశువులను రహదారులపై వదిలేయకుండా బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇటువంటి చర్యలతో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. పోలీసుల ఈ సామాజిక బాధ్యతతో కూడిన చర్యను స్థానికులు, వాహనదారులు అభినందించారు.

# ఏక్ పెడ్ మా కే నామ్" వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### ప్రతి విద్యార్థి అమ్మ పేరుతో మొక్క నాటాలని కలెక్టర్ పిలుపు



సూర్యాపేట, జులై 6; వుదయం ప్రతినిధి పర్యావరణ పరిరక్షణ, హరితహారం విస్తరణ, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ మరియు జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న "ఏక్ పెడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో మొక్కను నాటడం) -- 2026" జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యతాభావం పెరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో కనీసం 10 పండ్ల మొక్కలు మరియు ఇతర మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ జాతీయ స్థాయి పర్యావరణ పోటీని తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, పరిశోధకులు, సాధారణ పౌరులు మొక్కలు నాటడం, సీడ్ బాల్స్ తయారీ, పర్యావరణ అవగాహన కార్యక్రమాలలో పాల్గొని తమ ఫోటోలను అప్‌లోడ్ చేయడం ద్వారా పోటీలో పాల్గొనవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కల నాటడం చేపట్టి "హరిత సూర్యాపేట" నిర్మాణానికి అందరూ సహకరించాలని అధికారులు కోరారు. విద్యాశాఖ చర్యలు జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ఈ కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొనేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను విద్యార్థుల దైనందిన జీవితంలో భాగంగా మార్చేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జడ్.పి. సిఇఓ శిరీష, హౌసింగ్ పిడి సిద్ధార్థ్, డిపిఓ యాదగిరి, సిపిఓ కిషన్, డిఎఓ శ్రీధర్ రెడ్డి, డిఎఫ్ ఓ దామోదర్ రెడ్డిలి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గురించి మరింత సమాచారానికి ఎన్జిసి జిల్లా కోఆర్డినేటర్ లామ్ దేవరాజుని సంప్రదించగలరు.

# ఇంటింటికీ ఆరు మొక్కలు పంపిణీలో వేగం పెంచాలి

### హరితహారం పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ తేజస్ ఆదేశం




సూర్యాపేట జులై 6; వుదయం ప్రతినిధి జిల్లాలో హరితహారం కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని, ప్రతి ఇంటికీ ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి హరితహారంలో భాగంగా ఇచ్చే మొక్కలు అన్ని రకాలు ఉండేలా చూడాలని, ప్రజలు వాటిని నాటుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా ఊరూరా పచ్చదనం పరుచుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం మొక్కలు నాటడమే కాదు, వాటిని కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పంచాయతీ రాజ్, మున్సిపాలిటీలు, అటవీ శాఖ, వ్యవసాయం, నీటి పారుదల శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఖాళీ ప్రదేశాలు ఎక్కడ ఉన్నా మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలన్నారు. స్కూళ్లు, పరిశ్రమల్లో డ్రైవ్ స్కూళ్లలో పండ్ల మొక్కలు, హాస్టళ్లలో స్పెషల్ డ్రైవ్‌లి చేపట్టాలని, విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించేలా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్ పరిసరాల్లో ఎకో క్లబ్ లను యాక్టివేట్ చేసి మొక్కల సంరక్షణ బాధ్యతను అప్పగించాలని సూచించారు. కేవలం ప్రభుత్వ కార్యాలయాలే కాకుండా పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు, పరిశ్రమలు కూడా ఈ వనమహోత్సవంలో భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఇండస్ట్రీ మేనేజ్‌మెంట్ తమ పరిసరాల్లో మెగా ప్లాంటేషన్ డ్రైవ్ చేపట్టాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు మొక్కలు నాటడంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మొక్కల పంపిణీకి సంబంధించి మున్సిపల్ అధికారులు ముందస్తు ప్లానింగ్‌తో ఉండటంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పోస్టర్లు, ప్రచార చిత్రాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న తీరు బాగుందని మెచ్చుకున్నారు. ఇదే ఉత్సాహంతో క్షేత్రస్థాయిలో పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జడ్.పి. సిఇఓ శిరీష, హౌసింగ్ పిడి సిద్ధార్థ్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిపిఓ యాదగిరి, సిపిఓ కిషన్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఎఫ్ ఓ దామోదర్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఓటును నమోదు చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం.

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.



మధిర జూన్ 6, వుదయం ప్రతినిధి: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు,ప్రతి అర్హత కలిగిన ఓటరును నమోదు చేసి, ప్రజాస్వామ్య వ్యవస్థలో వారి భాగస్వామ్యాన్ని పటిష్టం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది.ఇందులో భాగంగా ఖమ్మం జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో మధిర మండలంలోని దెందుకూరు గ్రామంలో నిర్వహిస్తున్న సర్ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సోమవారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల నమోదు ప్రక్రియ,ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ,సేకరణ తీరును ఆయన క్షుణ్ణంగా సమీక్షించారు.నమోదు ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా,ప్రతి అర్హత కలిగిన ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా నాయకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచనలను గుర్తు చేస్తూ,ఏ ఒక్క అర్హత కలిగిన వ్యక్తి కూడా ఓటు హక్కును కోల్పోకూడదని నూతి సత్యనారాయణ గౌడ్ స్పష్టం చేశారు.గ్రామాలు,వార్డుల స్థాయిలో పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్య పటిష్టతకు ఓటు అత్యంత కీలకమని,ఆ బాధ్యతను పార్టీ శ్రేణులు చిత్తశుద్ధితో నెరవేర్చాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్,మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపులవెంకటేశ్వర్లు,మాజీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్,దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ, సర్పంచ్ శ్రీనివాసరావు,జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు,జిల్లా నాయుకులు పులిబండ్ల చిట్టిబాబు,నియోజకవర్గ యువజన నాయకులు తూమాటి నవీన్ రెడ్డి,దెందుకూరు గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు ఉట్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# డ్యూటీకి డుమ్మా.. దందా జోరు..?

### అధికారుల అండతో వసూళ్ల దందా..?




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 06 (వుదయం ప్రతినిధి)రామవరం అటవీశాఖ పరిధిలో విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యంతో పాటు అక్రమ వసూళ్లు జరగటం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీశాయి. రామవరం అటవీశాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బీట్ అధికారి హథిరాం, తనకు కేటాయించిన రాత్రి తనిఖీ కేంద్ర విధులకు స్వయంగా హాజరుకాకుండా ఇంటి వద్దనే ఉండి, తన స్థానంలో బేస్ క్యాంపు సిబ్బందితో విధులు నిర్వహింపజేయడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మరో వ్యక్తితో విధులు చేయించడం తీవ్ర విమర్శలకు కారణమవుతోంది. అంతేకాకుండా, రాత్రి వేళల్లో సంబంధిత బీట్ అధికారి బేస్ క్యాంపు సిబ్బందితో కుమ్మక్కై అక్రమంగా వసూళ్లు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ వ్యవహారం చాలా కాలంగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ విషయంపై రేంజ్ కార్యాలయ సిబ్బంది మదన్ ను ప్రశ్నించగా, "క్షేత్రస్థాయి పనులు ఉన్నాయి" అంటూ ఎలాంటి వివరణ ఇవ్వకుండా వెళ్లిపోవడం విస్మయం. రామవరం అటవీశాఖ కార్యాలయ ఇంచార్జ్ బాధ్యతల అధికారి నరేష్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లినా, ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా స్పందించడం గమనార్హం. అక్రమ వసూళ్ల వ్యవహారం బేస్ క్యాంపు సిబ్బందితో కలిసి చాలా కాలంగా కొనసాగుతోందని, దీనికి సంబంధిత అధికారుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. విధులకు స్వయంగా హాజరుకాకుండా ఇతరులతో విధులు నిర్వహింపజేయడం ఎంతకాలంగా కొనసాగుతోందనే అంశంపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా అటవీశాఖ అధికారి వెంటనే విచారణకు ఆదేశించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కొత్తగూడెం అటవీశాఖ డివిజనల్ అధికారి మంజుల వివరణ చరవాణిలో కోరగా...

రామవరం రేంజ్ పరిధిలో బీట్ అధికారి విధులను బేస్ క్యాంప్ సిబ్బందితో నిర్వహింపచజేయడం, అక్రమ వసూళ్లు దందా పై కొత్తగూడెం డివిజనల్ అటవీశాఖ అధికారి మంజులను వివరణ కోరగా వారు మాట్లాడుతూ డీఎఫ్ఓ కొత్తగా వచ్చారు మేమంతా అదే హడావుడిలో ఉన్నాం. రామవరం రేంజ్ పరిధిలో జరిగిన విషయంపై విచారణ చేసి సంబంధితలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సూర్యాపేటలో ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి

### జాతీయవాద ఆశయాలను కొనసాగిద్దామని నేతల పిలుపు



సూర్యాపేట జులై 6; వుదయం ప్రతినిధి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆదివారం బీజేపీ సూర్యాపేట జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళు లర్పించారు. పార్టీ నాయకులు ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా లిబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగరాజు రుక్మారావు, బీజేపీ టీచర్స్ సెల్ రాష్ట్ర కోకన్వీనర్ తీకుళ్ళ సాయిరెడ్డి, రాష్ట్ర నాయకులు బూర మల్సూర్ గౌడ్ మాట్లాడారు. జాతీయవాదానికి చిహ్నం స్వతంత్ర భారతదేశ తొలి కేంద్ర మంత్రివర్గంలో పరిశ్రమలు మరియు సరఫరాల శాఖ మంత్రిగా సేవలందించిన గొప్ప జాతీయవాది డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని వారు కొనియాడారు. దేశ సమగ్రత, జాతీయవాదం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని తెలిపారు. భారతీయ జనసంఘ్‌ను స్థాపించి భారత రాజకీయాలకు జాతీయవాద సిద్ధాంతాన్ని దిశానిర్దేశం చేసిన మహోన్నత నాయకుడని పేర్కొన్నారు. "ఒకే దేశం – ఒకే రాజ్యాంగం" జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, "ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు ఉండకూడదు" అనే చారిత్రాత్మక నినాదంతో దేశ ఏకత్వం కోసం ఆయన నిరంతరం పోరాడారని గుర్తు చేశారు. ఆ ఉద్యమంలో భాగంగా జమ్మూ కాశ్మీర్‌కు వెళ్లిన సమయంలో అరెస్టై, 1953 జూన్ 23న నిర్బంధంలోనే ప్రాణత్యాగం చేశారని, దేశ సమగ్రత కోసం ఆయన చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని 370వ అధికరణ రద్దుద్వారా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ సంకల్పాన్ని కార్యరూపంలోకి తెచ్చిందని, ఇది దేశ సమైక్యతను మరింత బలోపేతం చేసిన చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. దేశంలోనే అతి చిన్న వయస్సులో వైస్ చాన్సలర్ అయ్యారని, ఐటీల స్థాపనలో ఆయన కృషి మరువలేనిదని తెలిపారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశభక్తి, త్యాగం, జాతీయ సమగ్రత పట్ల ఉన్న అంకితభావం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాలను ఆచరణలో కొనసాగించడమే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నర్సింహా, దళితమోర్చ జిల్లా అధ్యక్షులు పరుశరామ్, రవివర్మ, దాసరి వెంకన్న యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, కోడి లింగయ్య, తన్నీరు వాసుదేవ్, రామచంద్రర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



నల్గొండ: భారత మాజీ ఉప ప్రధానమంత్రి, సామాజిక న్యాయ సాధకుడు బాబు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం నల్గొండ పట్టణంలోని నాగార్జున డిగ్రీ కళాశాల సమీపంలోని ఆయన విగ్రహానికి మహనీయులు ఆశయ సాధన సమితి (మాస్), అంబేద్కర్--జగ్జీవన్ రామ్ భవన అభివృద్ధి కమిటీ, అంబేద్కర్ యువజన సంఘం, మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మాస్ రాష్ట్ర అధ్యక్షుడు పెరిక కరణ్ జయరాజ్, జిల్లా అధ్యక్షుడు కత్తుల జగన్ కుమార్, గౌరవ అధ్యక్షుడు కత్తుల షణ్ముఖ కుమార్, ఉపాధ్యక్షుడు పెరిక ఉమా మహేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, న్యాయవాదులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాల నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ ఎస్పీ రమేష్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి శశికళ, అంబేద్కర్--జగ్జీవన్ రామ్ భవన అభివృద్ధి కమిటీ చైర్మన్ బొర్రా సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో, సామాజిక న్యాయ సాధనలో, అణగారిన వర్గాల అభ్యున్నతిలో అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్ ప్రధాన కార్యదర్శి కందుల లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు కొప్పోలు అశోక్, వట్టపు శ్రవణ్, చింత శివరామకృష్ణ, మాజీ జెడ్పీటీసీ కో-ఆప్షన్ సభ్యులు తీగల జాన్ శాస్త్రి, మైనం విక్రమ్, దళిత సంఘాల ఐకాస రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడిదల నవీన్ కుమార్, కార్పొరేటర్లు పెరిక యాదయ్య, బొజ్జ శంకరయ్య, స్వాతి రాజశేఖర్, దీప్లా నాయక్, మాస్ పట్టణ అధ్యక్షుడు ఇరిగి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కత్తుల సన్నీ, ఉపాధ్యక్షులు పెరిక హరి ప్రసాద్, పెరిక అంజయ్య, పేర్ల నరేందర్, పగడాల శివ, బొజ్జ సైదులు, బొజ్జ పాండు, కుడుతల నాగరాజు, మాతంగి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక అంబేద్కర్--జగ్జీవన్ రామ్ భవనంలో భవన అభివృద్ధి కమిటీ చైర్మన్ బొర్రా సుధాకర్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి మరోసారి ఘన నివాళులర్పించారు.

# ఘనంగా అనుదీప్ దురిశెట్టి జన్మదిన వేడుకలు

## చర్ల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిలో అనుదీప్, డీసీహెచ్ఓ రవిబాబు సేవలు చిరస్మరణీయం



చర్ల, జూలై 6 : (వుదయం ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జన్మదినోత్సవాన్ని చర్ల ప్రభుత్వ ఆసుపత్రి లో పాత్రికేయులు,గ్రామస్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిచారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, చర్ల గ్రామ అభివృద్ధికి, ముఖ్యంగా ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి ఆయన చేసిన విశేష సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఒకప్పుడు శిథిలావస్థలో ఉన్న చర్ల ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక శ్రద్ధ చూపారని పేర్కొన్నారు. ఆయన కృషి ఫలితంగానే 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరై, సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)గా అప్‌గ్రేడ్ కావడానికి మార్గం సుగమమైందని తెలిపారు. చర్ల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. అదేవిధంగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీసీహెచ్ఓ) రవిబాబు కూడా చర్ల సీహెచ్‌సీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పన, వైద్య సేవల విస్తరణలో ఆయన పాత్ర ప్రశంసనీయమని అన్నారు. ప్రస్తుతం చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోజుకు సుమారు 300 మంది ఓపీ రోగులకు వైద్య సేవలు,గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్ సేవలు అందుతున్నాయని, ఇది ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా వైద్యులు సేవలందిస్తున్నారని, వారి సేవలను ఎంత ప్రశంసించినా తక్కువేనని అన్నారు. భవిష్యత్తులో కూడా చర్ల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, గ్రామ పెద్దలు, సామాజిక కార్యకర్తలు, ఆసుపత్రి అభివృద్ధిని ఆకాంక్షించే పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారంలో జాప్యానికి తావులేదు: కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 6 (వుదయం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కారం చూపేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యా చందన, జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతితో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా భూ వివాదాలు, రెవెన్యూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర అంశాలకు సంబంధించిన వినతులను కలెక్టర్ పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. తక్షణ పరిష్కారం సాధ్యమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మిగిలిన వాటిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రజావాణి ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేసే విశ్వసనీయ వేదిక అని పేర్కొన్న కలెక్టర్, వినతులను కేవలం నమోదు చేయడం కాకుండా వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణతో పనిచేయాలని అధికారులకు సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో వ్యవహరిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి ఏమాత్రం తావు లేకుండా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రజలు వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలు సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజావాణిలో సుజాతనగర్ మండలం సింగభూపాలెం గ్రామానికి చెందిన సంఘం నాగేశ్వరరావు భూ వారసత్వ మార్పిడి, టేకులపల్లి మండలం రాజు తండాకు చెందిన అజ్మీర రవి జాతీయ రహదారి విస్తరణలో నష్టపరిహారం, ఇల్లందు మండలం ఇందిరానగర్‌కు చెందిన పోతరాజు రమేష్ వికలాంగుల పింఛన్, బూర్గంపహాడ్ మండలం ఎదుళ్ల చెరువు గ్రామానికి చెందిన దుర్గాల వెంకటేశ్వర్లు పోడు భూమి సాగుకు అనుమతి కోరుతూ సమర్పించిన వినతులను కలెక్టర్ సంబంధిత అధికారులకు తదుపరి చర్యల కోసం ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# భూ వివాదంలో గాయపడిన వృద్ధుడిని రక్షించిన 108 సిబ్బంది



నల్గొండ: నల్గొండ మండలం అప్పాజీపేట గ్రామంలోని మీరులోగూడెంలో భూ వివాదం నేపథ్యంలో గాయపడిన వృద్ధుడిని 108 అత్యవసర అంబులెన్స్ సిబ్బంది సకాలంలో రక్షించి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గ్రామానికి చెందిన పబ్బతి రెడ్డి లక్ష్మారెడ్డి (70) వ్యవసాయ పొలంలో భూ తగాదా కారణంగా బంధువులతో జరిగిన ఘర్షణలో గాయపడినట్లు సమాచారం. 108కు సమాచారం అందడంతో మునుగోడు 108 అత్యవసర అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. బురదతో నిండిన పొలం నుంచి సుమారు ఒక కిలోమీటర్ దూరం వరకు స్పైన్ బోర్డు సహాయంతో క్షతగాత్రుడిని అంబులెన్స్ వద్దకు తీసుకొచ్చి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నల్గొండ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.

ఈ ఘటనలో సేవలందించిన లి108 సిబ్బంది గుంటి రమేష్ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్), నల్లగంటి వరప్రసాద్ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్), ఎస్.కే. మునీర్ (పైలట్), మహమ్మద్ గాలిబ్ (పైలట్)లిలను గ్రామ పెద్దలు అభినందించారు.

# 57 ఏళ్లు నిండిన వారందరికీ ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలి: దొడ్డి తాతారావు



చర్ల, జూలై 6: (వుదయం ప్రతినిధి) 57 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడికి వెంటనే ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆయన విమర్శించారు. 57 ఏళ్లు నిండిన వారు మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు చేసి, పంచాయతీ కార్యదర్శులకు పత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదని తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల విషయంలోనూ ప్రభుత్వం ప్రకటించిన గడువులు దాటినా అమలు జరగలేదని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆసరా పెన్షన్ల ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు లబ్ధి పొందారని గుర్తుచేశారు. ఎన్నికల హామీ ప్రకారం నెలకు రూ.4,000 పెన్షన్‌ను వెంటనే అమలు చేసి, అర్హులందరికీ ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# జర్పుల తండా గ్రామంలో ఉన్న కోళ్ల ఫారం ను తొలగించాలని

## జర్పుల తండా గ్రామ సర్పంచి రామ్ లాల్ నాయక్ గ్రామ పెద్దలు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం



నల్గొండ టౌన్ వుదయం వార్త ప్రతినిధి జూలై 06 నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం జర్పుల తండా గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న కోళ్ల ఫారం గురించి నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వచ్చి వినతి పత్రం ఇచ్చి సందర్భంగా గ్రామ సర్పంచి ఉపసర్పంచి మాట్లాడుతూ గ్రామస్తులము మేము మనవి చేయునది ఏమనగా మా గ్రామానికి సమీపంలో ఉన్న అక్రమంగా కోళ్లపరమును ఏర్పాటు చేయడంతో విపరీతమైన ఈగలు వస్తున్నాయి దీనికి తోడు దుర్వాసన వస్తుండడం గ్రామంలో ఉండలేకపోతున్నాం గ్రామంలోని ప్రజలకు రోగాలు వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి భోజనాలు చేసే సమయంలో ఆహారం పై ఈగలు వాలుతున్నావి చిన్న పిల్లలకు వాంతులు విరోచనాలు రావడంతో ఇబ్బందిగా ఉంది కావున మా గ్రామంలో సమీపంలో ఉన్న అక్రమంగా ఏర్పాటు చేసిన కోళ్ల ఫారం ను తొలగించాలని మాకు న్యాయం చేయవలసిందిగా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జైపాల్ శంకర్ రాజు రమేష్ సురేష్ నతీష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# జగదీశ్ రెడ్డి ఆదేశాలతో ఇంటింటి మ్యాపింగ్

## ఓటర్ల వివరాల పరిశీలన:బీఆర్ఎస్ నాయకుడు కీసర వేణుగోపాల్ రెడ్డి



సూర్యాపేట జులై 6; వుదయం ప్రతినిధి ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం సూర్యాపేట పట్టణంలోని 17వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి పర్యటన చేపట్టారు. మాజీ మంత్రి, సూర్యాపేట అభివృద్ధి ప్రదాత గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ల మ్యాపింగ్ పరిశీలన బీఆర్ఎస్ నాయకుడు కీసర వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు గడపగడపకు వెళ్లి ప్రజలను కలిశారు. ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను ధృవీకరించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కీసర వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రతి ఒక్కరూ సర్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ప్రజలు చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు. ప్రతి అర్హుడి పేరు ఉండేలా చర్యలు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశాల మేరకు వార్డులో ఇంటింటి మ్యాపింగ్ కార్యక్రమాన్ని వేగవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు నరేడ్ల మల్లయ్య నాయుడు, స్థానిక వార్డు నాయకులు ఆదిమళ్ల వేణు, మొగిలి మధు, వావిలాల ప్రభాకర్, బిట్టు శివ, వడ్డేపల్లి మహేష్, బొజ్జ నవీన్, మొగిలి వంశీలి తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీ



కోదాడ, జూలై 6(వుదయం ) కె.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల, కోదాడలో ఎన్ఎస్ఎస్ విభాగం, మై భారత్ కేంద్రం సూర్యాపేట సంయుక్త ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా "గ్రామాల అభివృద్ధిలో యువత పాత్ర" అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. బహుమతి ప్రదానోత్సవంలో కళాశాల ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, సాంకేతికతను వినియోగించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మూఢనమ్మకాల నిర్మూలన, అక్షరాస్యత పెంపు, సామాజిక రుగ్మతల నిర్మూలనలో యువత ముందుండాలని సూచించారు.

మై భారత్ జిల్లా నిర్వాహకులు ఎం.కె. నాయక్ మాట్లాడుతూ యువత మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకుని కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, సేవాభావంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కుళ్లిన అనాధ శవానికి అంత్యక్రియలు చేసిన గౌతమ బుద్ద స్వచ్చంద సేవా సంస్థ.



దమ్మపేట ,జూలై 6 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,దమ్మపేట మండలం లోని జమేదారు బంజర పరిసర అటవీప్రాంతంలో ఈ నెల 1 వ తేదీన మృతి చెందిన అనాద మహిళా మృతదేహానికి సోమవారంరోజు గౌతమ బుద్ద స్వచ్చంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియలు జరిపారు. స్ధానిక పోలీసులు అనాద మృతదేహాన్ని గత మూడు రోజుల క్రితం అశ్వారావుపేట లోని ప్రభుత్వ వైద్యశాల కు పోస్టుమార్టం నిమిత్తం పంపించారు. మృతదేహానికి సంబందించిన బంధువులు ఎవరూ రాకపోవడంతో అనాదగా గుర్తించిన పోలీసులు మందలపల్లి కి చెందిన గౌతమ బుద్ద స్వచ్ఛంద సేవా సంస్థ సహాయాన్ని కోరారు. కాగా మందలపల్లి పంచాయతీ కార్యదర్శి ,పోలీసుల సమక్షంలో గౌతమ బుద్ద స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు అనాద మృతదేహానికి అంత్యక్రియలు జరిపారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు పాలడుగుల అబ్బులు ,షేక్ అజీమ్ , రొయ్యల కుమార్, ,జెసిబి సోము, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ ని అంగనవాడి అంగన్వాడి కేంద్ర్రాల్లోనే అమలు చేయాలి

## సిఐటియు మండల కమిటీ



దమ్మపేట జూలై 6 (వుదయం ప్రతినిధి): ఉన్నచోటనే మాతా శిశు మరణాలు,పోషికాహార లోపం తగ్గుదల ఉందని పలు అంతర్జాతీయ సంస్థలు తెలిపాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ ను అనేక సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం చేస్తున్నారని పాలకులే ఐసిడిఎస్ కు శత్రువుగా మారారని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి పద్మ అన్నారు. సోమవారం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలపై స్థానిక వాసవి క్లబ్ నందు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల సదస్సు సూరమ్మ వెంకటరమణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ అంగన్వాడి అంటే చిన్నారులకు పౌష్టికాహారం అందించే పథకమని,ఇది ఒక చిన్న పిల్లల సంరక్షణ వ్యవస్థని కానీ ఐసిడిఎస్ను విద్య వ్యవస్థలో అంతర్భాగం చేయటానికి జాతీయ విద్యా విధానంలో బాగంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని,దానిని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. అంగన్వాడి కేంద్రాలలో అందుతున్న పలు సేవలను పేద ప్రజలకు అందకుండా చేయడం కోసమే మోడీ ప్రభుత్వం పిఎంశ్రీ ని ప్రవేశపెట్టిందని,అంగన్వాడి సెంటర్స్ కి వచ్చే లబ్ధిదారులతో పీఎం శ్రీ పథకాన్ని తిప్పి కొట్టాలని పిఎం శ్రీ నిధులు ఐసిడిఎస్ లో ఖర్చుపెట్టి అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలను బలహీనపరిచి అంతిమంగా మూసివేసే ఉద్దేశం బిజెపి ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తుందని దానిలో భాగంగానే బడ్జెట్లో కేటాయింపులలో సగం కోత విధించిందని ఐ సి డి ఎస్ రక్షణ కోసం అంగన్వాడి ఉద్యోగులు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, మండల కన్వీనర్ మురహరి రఘు, అంగనవాడి యూనియన్ నాయకులు జ్యోతి, రాధ, కృష్ణవేణి,వెంకటేశ్వరమ్మ, నాగమణి,వెంకటలక్ష్మి,కృప, ముత్తమ్మ,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపూస కండరాల క్షీణిత వికలాంగులకు 15000 పింఛన్ ఇవ్వాలని కలెక్టర్ కు వినతి

## అధ్యక్షులు దేవి రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్



నల్గొండ టౌన్ వుదయం వార్త ప్రతినిధి జూలై 06 నల్గొండ పట్టణ కేంద్రంలో వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో నేడు నలగొండ కలెక్టర్ కు వికలాంగుల సంఘం సభ్యులు అందరూ కలిసి వెన్నుపూస కండరాల క్షీణిత వికలాంగులు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం అధ్యక్షులు దేవి రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ మాకు ఇప్పుడు 4000 పించిని ఇస్తున్నారు 2023 వ సంవత్సరంలో మన తెలంగాణ గవర్నమెంట్ 15000 ఇవ్వాలని జీవో ఇచ్చింది ఇప్పటివరకు ఇది మంజూరు చేయకపోవడంతో మా అవసరాలు తీసుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నాము మాకు కనీసం ఎవరు ముందుకు వచ్చి మన ఆవేదన చూసేవారు లేరు అయినప్పటికీ ఇప్పుడు కూడా 2026 జనవరిలో నెలలో మరోసారి కూడా జీవో వచ్చింది అయినా ఇప్పటివరకు మాకు ఆంధ్రప్రదేశ్ లో వెన్నుపూస కండరాల క్షీణిత వికలాంగులకు ఇవ్వడం జరుగుతుంది మన ప్రభుత్వం ఇప్పటివరకు మా మీద ఎలాంటి స్పందన లేదు అయినా కూడా మా వికలాంగులలో 4000 రాని వాళ్ళు కూడా చాలామంది ఉన్నారు అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వికలాంగుల సభ్యులు దుబ్బ వెంకన్న నేడు పరమేష్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రైతులకు బకాయిలు చెల్లించాలి: బీఎస్పీ

:పంట పెట్టుబడులకు అన్నదాతల అరిగోస

:యూరియా యాప్‌తో తప్పని తిప్పలు

:మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఐతరాజు అబ్బేందర్

చండూరు – చౌటుప్పల్, జూలై 6 (వుదయం): రాష్ట్రంలోని రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఐతరాజు అబ్బేందర్ డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.ప్రభుత్వం సేకరించిన ధాన్యానికి సంబంధించిన బకాయిలు ఇప్పటికీ అనేక మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కాలేదని మండిపడ్డారు. పాత పైసలు చేతికి రాక, కొత్త పంట సాగుకు పెట్టుబడులు సమకూరక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ధాన్యం డబ్బులను వెంటనే విడుదల చేయాలని కోరారు.యూరియా పంపిణీ కోసం ప్రవేశపెట్టిన కొత్త యాప్ కారణంగా క్షేత్రస్థాయిలో రైతులు నరకం చూస్తున్నారని అబ్బేందర్ ధ్వజమెత్తారు. యాప్‌లో స్లాట్‌లు బుక్ కాక, సకాలంలో ఎరువులు అందక పంటల దిగుబడి దెబ్బతినే ప్రమాదం ఉ ందన్నారు. సాంకేతిక సమస్యలను పక్కనబెట్టి రైతులకు సులువుగా యూరియా అందేలా చూడాలన్నారు. అలాగే ఇప్పటి వరకు రైతుబంధు నిధులు కూడా జమ కాకపోవడంతో విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల సమస్యలపై ప్రభుత్వం మొండివైఖరి వీడాలని, లేనిపక్షంలో బీఎస్పీ ఆధ్వర్యంలో అన్నదాతలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శి కత్తుల పరమేష్, ఇన్‌చార్జ్ బొట్ట శివ, నియోజకవర్గ అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్, నాయకులు మస్కు ఉదయ్, నితీష్, సాయి తేజ, కొలకులపల్లి వెంకట్, రాజు, నవీన్, శేఖర్, మల్లేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి.

ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వివరాలను సమర్పించాలి– రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులకు వెంటనే పరిష్కారం చూపించాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా అధికారులకు చెప్పారు సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం జాప్యం చేయవద్దని, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అలాగే ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులు కూడా జాప్యం లేకుండా పరిష్కరించాలని చెప్పారు వివిధ శాఖలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలను వెంటనే సమర్పించాలని ఆయన జిల్లా అధికారులతో కోరారు కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖకు( 56) ఇతర శాఖలకు (40) మొత్తం( 96) ఫిర్యాదులు వచ్చాయి శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,గృహనిర్మాణ శాఖ పిడి రాజకుమార్, డిఆర్ఓ దశరథ, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# ప్రైవేట్ పాఠశాలల అక్రమ ఫీజు దోపిడీపై పేరెంట్స్ అసోసియేషన్ రణభేరి.

**వందలాది మంది తల్లిదండ్రుల ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద భారీ ధర్నా.**




నర్సంపేట ఉదయం ప్రతినిధి జూలై 6.నర్సంపేట నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల్లో అనియంత్రితంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలనే డిమాండ్‌తో పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అమరవీరుల స్థూపం వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రతి ప్రైవేట్ పాఠశాలలో తప్పనిసరిగా పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని, యాజమాన్యాలు ఇష్టారీతిన పెంచుతున్న ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. అలాగే పుస్తకాల పేరుతో జరుగుతున్న అధిక వసూళ్లకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫైర్ సేఫ్టీ, రవాణా నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, విద్యార్థుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల పరిసరాలు, బస్సుల్లో భద్రతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని డిమాండ్ చేశారు.

ధర్నాకు పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు హాజరై సంఘీభావం ప్రకటించారు. తల్లిదండ్రుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, సంబంధిత అధికారులు పరిగణనలోకి తీసుకుని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ధర్నా విషయం తెలుసుకున్న ఏసీపీ రవీందర్ రెడ్డి, ఆర్డీవో పేరెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులను కార్యాలయానికి పిలిచి సమస్యలపై చర్చించారు. అనంతరం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేసి, త్వరలో చర్చలకు తేదీ ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ధర్నాకు మద్దతు తెలిపిన నర్సంపేట మున్సిపల్ కౌన్సిలర్లు బీరం భరత్ రెడ్డి, హన్మకొండ శ్రీధర్‌తో పాటు విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, యూత్ క్లబ్‌ల ప్రతినిధులకు పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# మహదేవ్‌పూర్ చౌరస్తాలో గ్రంథాలయ నిర్మాణానికి స్థల పరిశీలన

**గ్రంథాలయం ప్రతి గ్రామానికి జ్ఞానదీపం**

**భూపాలపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు**



మహదేవపూర్ జులై 06(వుదయం ప్రతినిధి)మహదేవ్‌పూర్ గ్రామ చౌరస్తాలో గ్రంథాలయ భవన నిర్మాణానికి సోమవారం భూపాలపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి స్థల పరిశీలన చేశారు ఈ సందర్భంగా భూపాలపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రంథాలయ భవన నిర్మాణం కోసం నేడు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని అన్నారు గ్రంథాలయం అనేది కేవలం పుస్తకాలు ఉండే భవనం మాత్రమే కాదు అని అది ఒక గ్రామ భవిష్యత్తును తీర్చిదిద్దే జ్ఞాన కేంద్రం ప్రతి గ్రామంలో గ్రంథాలయం ఉంటే ఆ గ్రామంలోని విద్యార్థులు, యువత, ఉద్యోగార్థులకు అది అపారమైన అవకాశాలను కల్పిస్తుంది అని అన్నారు.నేటి కాలంలో యువత ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లలో గడపకుండా పుస్తక పఠనంపై దృష్టి పెట్టాలని, గ్రంథాలయాలు యువతను చెడు వ్యసనాలు, చెడు అలవాట్ల నుంచి దూరం చేసి విజ్ఞానం, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం వైపు నడిపిస్తాయని పేర్కొన్నారు. మహదేవ్‌పూర్‌లో నిర్మించనున్న గ్రంథాలయం ద్వారా విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు, ఉద్యోగార్థులు, గ్రామ ప్రజలు ఒకే చోట విలువైన పుస్తకాలు, దినపత్రికలు, విజ్ఞాన సాహిత్యం చదివే అవకాశం పొందుతారని తెలిపారు. ప్రతి విద్యార్థి రోజూ కొంత సమయం గ్రంథాలయంలో గడిపి పుస్తకాలను తన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.గ్రంథాలయం ఏర్పడడం ద్వారా గ్రామంలో చదివే సంస్కృతి మరింత పెరిగి, భావితరాలకు శాశ్వత జ్ఞాన సంపద అందుబాటులోకి వస్తుందని చెప్పారు. మహదేవ్‌పూర్ చౌరస్తాలో ఏర్పాటు కానున్న ఈ గ్రంథాలయం గ్రామ ప్రజలకు జ్ఞానదీపంలా వెలుగునిస్తూ, విద్యా రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ), మహదేవపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కల్పన,మహదేవ్‌పూర్ గ్రామ సర్పంచ్ హసీనా బాను, అక్బర్ ఖాన్, మాజీ ఎంపీపీ రాణీభాయ్, బ్లాక్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు అస్రార్ ఖురేషీ, కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.డి. ఇర్షాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వామన్‌రావు, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎం.డి. నయీముద్దీన్, పూసల హరీష్, ఎం.డి. షాహీన్, కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి,వార్డు సభ్యులు మొహమ్మద్ బిన్ అలీ, నల్లబుగ్గ సమ్మయ్య, గడ్డం స్వామి, పడాల రాజమౌళి, చీర్లవంచ చంద్రశేఖర్‌తో పాటు గ్రామ పెద్దలు, యువత, మహిళలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రంథాలయ నిర్మాణానికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.




# లక్ష్యాలకు అనుగుణంగా పన్ను వసూళ్లు సాధించాలి

**– బల్దియా కమిషనర్ టి. వెంకన్న**

**నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

వరంగల్ టౌన్, జులై 06 (వుదయం ప్రతినిధి) : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్దేశిత పన్ను వసూళ్ల లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా, తప్పనిసరిగా సాధించాలని కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో రెవెన్యూ అధికారుల పనితీరు, పన్ను వసూళ్ల పురోగతిపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. వసూళ్లు మందగించడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషనర్, తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో కమిషనర్ అధికారులకు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ప్రతి నెల మొదటి వారంలో పన్ను వసూళ్ల పురోగతిపై ప్రత్యేక సమీక్షలు ఉంటాయి.?నగరంలోని ప్రతి ఆస్తి పన్ను పరిధిలోకి రావాలి. పన్ను పరిధిలో లేని ఆస్తులను గుర్తించి వెంటనే నమోదు చేయడంతో పాటు, అవసరమైన చోట పన్ను నిర్ధారణను సవరించాలి.

?3ఐ సర్వేకు ముందే పూర్తి కావాలి. త్వరలో నగరవ్యాప్తంగా 'జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్' (+×ూ) ఆధారంగా త్రి డి (3ఐ) సర్వే జరగనుంది. ఈ లోపే అన్ని ఆస్తుల వివరాలు, పన్ను నిర్ధారణలు లోపాల్లేకుండా సక్రమంగా నమోదు చేయాలి.?దరఖాస్తుల త్వరితగతిన పరిష్కారం, ఆస్తుల యాజమాన్య మార్పిడి (మ్యుటేషన్) దరఖాస్తులను 15 రోజుల్లోగా పరిష్కరించాలి. ఆస్తి పన్ను అంశాల్లో ఉద్యోగులపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు ఉంటాయి.?నీటి పన్నులపై దృష్టి: ఆస్తి పన్నుతో పాటు నీటి పన్ను వసూళ్లపైనా ప్రత్యేక దృష్టి సారించి బల్దియా ఆదాయాన్ని పెంచాలి.

? పన్ను వసూళ్లు, దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని కమిషనర్ స్పష్టం చేశారు.?ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, కాశీబుగ్గ ఉప కలెక్టర్ ప్రసన్నరాణి, పన్నుల అధికారి రామకృష్ణ, సమ్మయ్య, రెవెన్యూ అధికారులు, ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సీఎం అన్నదమ్ముల రాజ్యమేలుతుంటే

**నియోజకవర్గంలో ఎమ్మెల్యే బామ్మర్దుల రాజ్యమేలుతుంది**

**మక్కల కొనుగోలులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి**

**యూరియా యాప్ రద్దు చేయాలి**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**

చిట్యాల జులై 06(వుదయం ప్రతినిధి)మక్కల కొనుగోళ్లలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించి, రైతులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, తోపాటు చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మక్కలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు సొంతంగా హమాలీ, రవాణా తదితర ఖర్చులు భరించినప్పటికీ, గోదాంలలో స్థలం లేదని చెప్పి ఒక చోటు నుంచి మరో చోటుకు తిప్పి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాకుండా, రైతులకు చెల్లించాల్సిన బిల్లుల్లో అక్రమంగా కోతలు విధించి ఒక్కో రైతుకు సుమారు రూ.10 వేల వరకు నష్టం కలిగించారని



ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులకు రావాల్సిన మొత్తాన్ని పూర్తి స్థాయిలో చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా యూరియా పంపిణీలో అమలు చేస్తున్న యాప్ విధానం వల్ల సెల్‌ఫోన్ వినియోగం తెలియని, సాంకేతిక పరిజ్ఞానం లేని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న సులభమైన విధానంలోనే యూరియా పంపిణీ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో సీఎం అన్నదమ్ముల రాజ్యం నడుస్తుంటే, భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే బామ్మర్దుల రాజ్యం కొనసాగుతోందని విమర్శించారు.రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.రైతుల హక్కులను కాపాడేందుకు బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హై స్కూల్ నిర్వహణ అస్తవ్యస్తం.

**కిచెన్ షెడ్డు మధ్యాహ్న భోజన పరిస్థితి అంతే.**

**విధి నిర్వహణలో అజాగ్రత్తగా వ్యవహరిస్తున్న హెచ్‌ఎంపై ఆగ్రహం.**

**హై స్కూల్ ను ఆకస్మికంగా తనకి.**

**మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత.**

ఖానాపురం, జులై 6 (వుదయం ప్రతినిధి):మండలంలోని అశోక్ నగర్ హైస్కూల్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని కిచెన్ షెడ్డు అపరిశుభ్రంగా ఉందని మధ్యాహ్నపు భోజనం మెనూ ప్రకారం లేదని సంబంధిత హైస్కూల్ హెచ్ఎం శ్రీదేవిపై మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అశోక్ నగర్ హైస్కూల్ ను ఎంఈఓ, గ్రామ సర్పంచ్ తో కలిసి ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీ చేయగా పలు విషయాలు వెలుగు చూసినట్లు తెలుపుతూ, విధి నిర్వహణలో అజాగ్రత్తగా వ్యవహరిస్తున్న హెచ్ఎం ను మందలిస్తూ, ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా చూడాలని హెచ్ఎంకు తెలుపుతూ, హై స్కూల్లో శుభ్రత పరిశుభ్రతను శుక్రవారం అన్ని శాఖల అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో శ్రమదానం నిర్వహించాలని తెలుపుతూ, బాలికల మరుగుదొడ్ల నిర్మాణాన్ని నెలలోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాలుర అవసరాల దృష్ట్యా పాఠశాల ఆవరణలో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ను కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించగా అస్తవ్యస్తంగా ఉన్నట్లు తెలుపుతూ పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులను వెంటనే





సమర్పించాలని తెలుపుతూ, ప్రాథమిక పాఠశాల సమీపంలోని ప్రహరీ గోడకు మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులకు ఎంపీడీవో తెలిపారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంను సందర్శించి రికార్డులను పరిశీలించారు, అనంతరం విద్యార్థులకు యూనిఫాంసును చైతన్య మండల సమైక్య ఏపిఎం, కస్తూరిబా ప్రిన్సిపల్ తో కలిసి విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేసి విద్యార్థులతో కలిసి ఎంపీడీవో ఎంఈఓ సర్పంచ్ మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చరణ్ సింగ్, చైతన్య మండల సమైక్య ఏపిఎం రమాదేవి, సర్పంచ్ జాడి అచ్చితం, హైస్కూల్, కస్తూరిబా ఉపాధ్యాయ బృందం ఎంఆర్సి సిబ్బంది శశిధర్, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు రచయిత్రుల సభలకు సిద్దోజు శ్రీనివాసాచారి



వరంగల్ టౌన్, జులై 06 (వుదయం ప్రతినిధి) :

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన తెలుగు ఉపాధ్యాయులు, రచయిత, తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సిద్దోజు శ్రీనివసచారికి ప్రపంచ తెలుగు రచయితల సంఘం మరియు కృష్ణాజిల్లా రచయితల సంఘం వారు నిర్వహించే సభలకు ప్రతినిధి సభ్యునిగా ఆహ్వానం లభించింది. ప్రపంచ తెలుగు రచయిత్రుల సభల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీ.వి పూర్ణచందు ఆధ్వర్యంలో మూడవ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభలు ఈనెల జూలై 11, 12 తేదీలు శని ఆదివారాలలో రెండు రోజులు విజయవాడలో గల కే.బీ.ఎన్ (కాకరపర్తి భావనారాయణ) కళాశాలలో మహాసభలు నిర్వహిస్తున్నారు. ఇట్టి సభలకు ప్రతినిధి సభ్యునిగా ఆహ్వానం వచ్చినందుకు శ్రీనివాసాచారి సంతోషం వ్యక్తం చేస్తూ భాషా సంరక్షణకు, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు, సాహిత్య పరిశోధనకు యువ రచయిత్రుల ప్రోత్సాహానికి ఈ మహాసభలు కేంద్ర బిందువులుగా నిలుస్తాయన్నారు.

# జిల్లా ప్రగతికి ప్రత్యేక కార్యాచరణ: మంత్రి సీతక్క

**త్వరలో ముఖ్యమంత్రి పర్యటన -- అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

**మేడారం సమ్మక్క-సారలమ్మ ఆలయ అభివృద్ధికి సమగ్ర మాస్టర్ ప్లాన్**

**వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలి**



ములుగు, జూలై 06 (వుదయం ప్రతినిధి) :మేడారం ఆలయ సమగ్ర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లాలో కొనసాగుతున్న పెండింగ్ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. సోమవారం ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌లతో కలిసి వివిధ శాఖల ప్రగతి, వర్షాల పరిస్థితి, ముఖ్యమంత్రి పర్యటన సన్నాహాలపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా మంత్రి సీతక్క ముఖ్యమైన అంశాలను వెల్లడించారు:?రూ. 6,000 కోట్ల రహదారుల పనులు, రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రహదారుల అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ శాఖ ద్వారా సుమారు రూ. 6,000 కోట్ల విలువైన పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు.

త్వరలో సీఎం ములుగు జిల్లా పర్యటన సందర్భంగా నూతన కలెక్టరేట్, మెడికల్, నర్సింగ్ కాలేజీలు, కేంద్రీయ విద్యాలయం, పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్, కరకట్టల నిర్మాణం వంటి కీలక పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు సంబంధించిన ప్రతిపాదనలను ఒకే శిలాఫలకంపై ఆవిష్కరించేలా సిద్ధం చేయాలని ఆదేశించారు.?మేడారం మాస్టర్ ప్లాన్, మేడారంలో భూసేకరణ, రహదారుల విస్తరణ, క్యూ లైన్లు, జంపన్న వాగు పరిసరాల అభివృద్ధి, ఆసుపత్రి, కాటేజీల నిర్మాణంతో కూడిన సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించి, ములుగును ఆకర్షణీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు.?వ్యవసాయం, భూ సర్వే, రైతులకు యూరియా కొరత లేకుండా తగిన నిల్వలు ఉంచాలని, రామచంద్రపురం పరిధిలోని 10,600 ఎకరాల భూముల రీసర్వేను, పట్వారిపల్లె, సర్వాపురం గ్రామాల్లో సర్వే ప్రక్రియను ప్రత్యేక బృందాలతో వేగవంతం చేయాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, తాగునీరు కలుషితం కాకుండా పైప్‌లైన్ లీకేజీలను అరికట్టాలని సూచించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లోని గర్భిణీలు, వృద్ధులను ముందే సురక్షిత ప్రాంతాలకు తరలించేలా వైద్యశాఖ సిద్ధంగా ఉండాలన్నారు. పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించామని, రైతుబంధు, ఉద్యోగుల జీతాల అనంతరం పెండింగ్ బిల్లుల విడుదలకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.

?ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో, డీఎఫ్ఓ వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, పూజారుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాలలు సమాజ సంపద

**బాలలు బడిలో ఉండాలి పనులలో కాదు**

**జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్‌ను పకడ్బందీగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి జూలై 06 (వుదయం జిల్లా ప్రతినిధి)బాలలు సమాజ సంపదనిబాలలు బడిలో ఉండాలి కానీ పనులలో కాదని, జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్‌ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, కార్మిక, విద్యా, వైద్య, చైల్డ్ లైన్, చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూటషన్స్, ఎన్జీఓ లతో ఆపరేషన్ ముస్కాన్--ౠ×× జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, తప్పిపోయిన అనాథ, నిరాశ్రయ, భిక్షాటన మరియు ప్రమాద స్థితుల్లో ఉన్న పిల్లలను గుర్తించి రక్షించడం ప్రతి శాఖ యొక్క బాధ్యత అన్నారు. ఆపరేషన్ ముస్కాన్– బాలలు సమాజ సంపదని వారు పనుల్లో కాకుండా పాఠశాలల్లో ఉండాలని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రతి గ్రామం, వార్డు, మండలంలో బాలల హక్కులపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ కేవలం పోలీసు లేదా మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యక్రమం మాత్రమే కాదని, రెవెన్యూ, పోలీసు, విద్య, వైద్య ఆరోగ్య, కార్మిక,పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి తదితర అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని కలెక్టర్ అన్నారు.జిల్లాలో బాలల హక్కుల రక్షణ, సమస్యల పరిష్కారం, ప్రమాదంలో ఉన్న పిల్లలను గుర్తించి రక్షించడం, వారికి అవసరమైన సేవలు అందించడం వంటి అంశాల్లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ సిబ్బంది సమర్థవంతంగా పని చేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ శాఖలు అందిస్తున్న సేవలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లో అవగాహన పెంచాలని, బాలల సమస్యలపై ఎవరైనా 1098 కు సమాచారం అందించిన వెంటనే స్పందించాలని సూచించారు.ఆపరేషన్ ముస్కాన్‌లో భాగస్వాములుగా ప్రతి శాఖ అధికారి తన బాధ్యతను గుర్తించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని, బాల కార్మికులు, బడికి దూరమైన పిల్లలు, భిక్షాటన చేస్తున్న పిల్లలు, నిరాశ్రయులు, బాల్య వివాహాలకు చిన్నారులను గుర్తించి పరిరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రక్షించిన ప్రతి ఒక్క చిన్నారి చట్టపరమైన రక్షణతో పాటు విద్య, పునరావాసం, కుటుంబ పునరేకీకరణ వంటి చర్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో చేపట్టాలని సూచించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా బాలల హక్కులు, బాల కార్మిక నిషేధం, బాల్య వివాహాల నివారణ, బాలల రక్షణ చట్టాలపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, సహాయ కార్మిక అధికారి వినోద, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు దామోదర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకటస్వామి, ముస్కాన్ భూపాలపల్లి, కాటారం సబ్‌డివిజన్ బృందాల సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు సంబరాలు

**పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం.**

**సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్.**



చెన్నారావుపేట జూలై. 6. ( వుదయం న్యూస్. ప్రతినిధి)చెన్నారావుపేట మండల కేంద్రంలోని పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గ్రామ సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్ అన్నారు.ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు బొడా మాణిక్యం తండా నెంబర్ 3 కాలనీ లో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు కందికట్ల సుమలత పరమాత్మ ఇంటికి ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమా మోహన్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉమా మోహన్ నాయక్ ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియచేసి త్వరగా ఇళ్లను నిర్మించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అందించే 5 లక్షల రూపాయలను విడతల వారిగా అందుకోవాలని వారు అన్నారు .గత ప్రభుత్వ హయాంలో ఇల్లు ఇస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి పేద ప్రజలను మోసం చేసిందని నేటి ప్రజా ప్రభుత్వం లో పేదలు ఆత్మ గౌరవం తో బతకాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటు ముందుకు సాగుతుందని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య నర్సు నాయక్ ఉప సర్పంచ్ సునీత వీరన్న నాయక్ వార్డ్ మెంబర్లు రాజు ఏకాంబరం ఇందిరమ్మ కమిటీ సభ్యులు కవిత కీమా నాయక్ కందికట్ల అనిల్ మాతంగి కొమరయ్య కందిగట్ల ప్రశాంత్ హుస్సేన్ జన్ను రాములు గిరిబాబు సిద్దు స్వామి అయ్యగారు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జూలై 7న మండలంలోని అన్ని బంజారా తండాలో సీత్ల పండుగను ఘనంగా నిర్వహించాలని

**గోర్ సేనా మండల అధ్యక్షులు భాధావత్ భాస్కర్ నాయక్ పిలుపు**






చెన్నారావుపేట జూలై. 6. ( వుదయం న్యూస్. ప్రతినిధి)సంప్రదాయమే మన గుర్తింపు సీత్ల పండుగే మన గౌరవం.బంజారా లు ఐక్యతే మన బలం సంస్కృతి పరిరక్షణే మన బాధ్యత.ప్రతి ఇంట ఆనందం, ప్రతి మనసులో ఐక్యత.సంస్కృతిని కాపాడుకుందాం.. బంజారా అస్తిత్వాన్ని చాటుకుందాంబంజారా ల ఆరాధ్య దైవమైన సీత్ల మాత ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలు పాడిపంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ. ఈ నెల 07-07-2026 (మంగళవారం) నాడు చెన్నారావుపేట మండలంలోని అన్ని బంజారా తండాల్లో సీత్ల పండుగను ఒకేసారి, ఐక్యంగా, అత్యంత ఘనంగా నిర్వహించాలని గోర్ సేనా మండల అధ్యక్షులు బాదావాత్ భాస్కర్ నాయక్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గోర్ సేనా మండల అధ్యక్షులు బాదావాత్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ సీత్ల పండుగ ( బోనం ) అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది బంజారా ల సంస్కృతి, సంప్రదాయం, ఐక్యత మరియు ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. మన పూర్వీకులు మనకందించిన ఈ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకుంటూ భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు.చెన్నారావుపేట మండలంలోని బంజారా సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు మరియు ప్రతి బంజారా కుటుంబం ఈ పండుగలో భాగస్వాములు కావాలని కోరారు. తమ తమ తండాల్లో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో సీత్ల పండుగను విజయవంతం చేయాలని గోర్ సేనా మండల అధ్యక్షులు బాదావాత్ భాస్కర్ నాయక్ పిలుపునిచ్చారు

# నారాయణ పురం లో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక పరిశీలన

**ఇందిరమ్మ ఇండ్లు గుడిసె నివాస లబ్ధిదారులను ఎంపిక లొ ప్రాధాన్యత**

**పర్వతగిరి ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్**



పర్వతగిరి , జులై 6 ( వుదయం ప్రతినిధి ) : పర్వతగిరి మండల కేంద్రంలో ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ సోమవారం పర్వతగిరి మండలం నారాయణ పురం గ్రామపంచాయతీ లో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లో గ్రామంలలో పర్యటిస్తూ మొదట గుడిసె లో నివసిస్తున్న లబ్ధిదారులను ఎంపిక చేయటం జరుగుతుందని
తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లలు మంజూరు చేయటంకు.. లబ్ధిదారులు ఎంపిక చేసి ప్రభుత్వం నిబంధనలు పాటించి ప్రభుత్వం నకు మంజూరు పంపిస్తామని ఎంపీడీఓ శంకర్ నాయక్ తెలిపినారు.మూడు చిలకమ్మ -ఇర్య గుడిసె ను సందర్శించి వారికి ఇందిరమ్మ ఇల్లు శాంక్షన్ చెయిస్తామనీ తెలిపారు . ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుడు ముప్పిడి మంజుల ఇల్లు సందర్శించి త్వరగా పూర్తి చేసి ఫైనల్ బిల్లులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు టాయిలెట్ నిర్మాణం, ఇంకుడు గుంటలు, వర్షపు నీటిని సేకరించే ఇంకుడు గుంతలు నిర్మాణాలు చేయాలని,ఇంటికి 6 మొక్కలు పెంచడం తప్పనిసరి అని తెలిపారు .ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి బెజ్జంకి సుమలత,ఫీల్డ్ అసిస్టెంట్ ముడు దేవేందర్ పాల్గొన్నారు.





# ధర్మసాగర్ మండల విద్యాశాఖ అధికారిగా శ్రీదేవి.

ధర్మసాగర్ జులై 06( వుదయం ప్రతినిధి )
ధర్మసాగర్ మండల విద్యాశాఖ అధికారిగా జెడ్పీ హైస్కూల్, పెద్దపెండ్యాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు బి. శ్రీదేవి ఈరోజు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు హాజరై శ్రీదేవికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.నూతన బాధ్యతల్లో ఆమె సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తూ ధర్మసాగర్ మండల విద్యాభివృద్ధికి విశేష కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల నాణ్యతను మరింత మెరుగుపరచాలని ఆకాంక్షిస్తూ ఆమెకు విజయవంతమైన పదవీకాలం కలగాలని అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడింది.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

**రోల్లకల్ గ్రామ సర్పంచ్ లునవత్ దేవి – మంగ్య నాయక్**



?పర్వతగిరి , జూలై 06 (వుదయం ప్రతినిధి):అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని పర్వతగిరి మండల రోల్లకల్ సర్పంచ్ లునవత్ దేవి – మంగ్య నాయక్ పిలుపునిచ్చారు. పర్వతగిరి మండలం రోల్లకల్ గ్రామంలో జరుగుతున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ప్రక్రియను వారు ఉప సర్పంచ్ ప్రశాంత్, వార్డు సభ్యులు అనిల్ , దేవి , కల్పన ,నాయకులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓ రమేష్ తో కలిసి వారు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల సేకరణ, మ్యాపింగ్, అన్‌మ్యాపింగ్ ప్రక్రియను క్షుణ్ణంగా సమీక్షించారు.?ముఖ్య సూచనలు:?అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి విడిచిపోకుండా చూడాలి.?ప్రతి దరఖాస్తును ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పరిశీలించి, పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి.?బీఎల్‌ఓలు, బీఎల్ఏలు పూర్తి సమన్వయంతో పనిచేస్తూ పారదర్శక ఓటరు జాబితాను రూపొందించాలి.
?ఈ సందర్భంగా వారు స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి, ఓటు నమోదుకు సంబంధించిన సమస్యలు, సందేహాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని వారు కోరారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సులపై ఆర్టీఏ కొరడా.

**నిబంధనలు పాటించని బస్సులపై వేటు**

**మొత్తం తొమ్మిది వాహనాలపై చర్యలు**



నర్సంపేట వుదయం ప్రతినిధి జులై 6. నర్సంపేట పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల బస్సులపై ఆర్టీఏ, స్థానిక పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఉదయం 9గంటలకు మొదలైన తనిఖీలు 12 వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ రోడ్ వైపున గల అక్షర, బిట్స్ పాఠశాల బస్సులను రోడ్డుపై ఆపేసి తనిఖీలు చేశారు. పలు బస్సులు నిబంధనలు పాటించడం లేదని గుర్తించారు. 40 మంది విద్యార్థులను తీసుకెళ్లాల్సిన బస్సుల్లో 52 మందిని తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. మూడు బస్సులకు జరిమానా విధించారు. అనంతరం గీతాంజలి డీజీ పాఠశాలకు చేరుకుని అన్ని బస్సులను, మినీ బస్సులను తనిఖీ చేశారు. ఫైర్ ఎక్స్టీమ్ గీషర్ లు 2022లో ఫిల్ చేసినట్లు గుర్తించారు. 2024లో మళ్లీ రీఫిల్ చేయాల్సి ఉన్నప్పటికీ చేయలేదన్నారు. ప్రథమ చికిత్స కిట్లు సరైనవి లేనట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఫిట్నెస్ లేని రెండు వాహనాలను స్టేషన్ కి తరలించారు. ఎల్లో ప్లేట్ లేని వాహనాలు సైతం విద్యార్థుల తరలింపులో వాడుతున్నట్లు గుర్తించారు. బస్సుల్లో అత్యవసర ద్వారాలు సరిగ్గా లేవని గుర్తించారు. అనంతరం డఫోడిల్స్ పాఠశాలలో సైతం బస్సులను తనిఖీ చేశారు. మొత్తంగా తొమ్మిది బస్సులపై చర్యలు తీసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ నరేందర్, ఉదయ్ కుమార్ సహా నర్సంపేట సీఐ శ్రీనివాస్, ఎస్సై అరుణ్ సహా పలువురు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

**పాటించాల్సిన అర్హతలివే..!**

15 ఏండ్లు దాటిన బస్సుల్లో స్కూలు పిల్లలను తీసుకెళ్లకూడదు. ప్రైవేట్ పాఠశాలల బస్సులు తప్పనిసరిగా ఆర్టీవో కార్యాలయం నుండి ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలి. ప్రతీ బస్సు యెల్లో రంగులో ఉండాలి. బస్సు ముందు వెనక స్కూల్ బస్సు అని, పాఠశాల పేరు, ఫోన్ నెంబర్ స్పష్టంగా రాసి ఉండాలి. బస్సుకు అత్యవసర కిటికి, నార్మల్ కిటికీలకు అడ్డంగా గ్రిల్స్ ఉండాలి. బస్సుల్లో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉండాలి. అగ్ని మాపక యంత్రాలు రెండు ఉండాలి. సీట్ల సామర్థ్యం 40 కన్నా ఎక్కువ విద్యార్థులను తరలించకూడదు. విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు వారి భద్రత కోసం అటెండర్ తప్పనిసరిగా ఉండాలి. దాదాపు 5ఏండ్ల అనుభవం కలిగిన డ్రైవర్స్ మాత్రమే బస్సును నడపాలి. అతనిపై ట్రాఫిక్, రోడ్డు ప్రమాదాల కేసులు వంటివి ఉండొద్దు. అతను యూనిఫాం, నేమ్ ప్లేట్ ధరించి ఉండాలి.

# జూనోసిస్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




జయశంకర్ భూపాలపల్లి జులై 06(వుదయం జిల్లా ప్రతినిధి)ంతువుల ద్వారా మనుషులకు వ్యాధులు సంక్రమించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జునోసిస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్, జునోసిస్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జంతువులలో ఉండే వైరస్ వివిధ మార్గాల ద్వారా మనుషుల్లోకి ప్రవేశిస్తాయని, అందువల్ల జంతువుల ఆరోగ్య పరిరక్షణ చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. జంతువుల నుండి మనుషులకు వ్యాధులు సోకకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జంతువులలో గానీ, మనుషులలో గానీ వ్యాధి లక్షణాలు కనిపించగానే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి వైద్య సేవలు పొందాలని సూచించారు.పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, క్రమం తప్పక పరీక్షల నిర్వహణ ద్వారా జంతువుల్లో వ్యాధులను త్వరితగతిన గుర్తించి, అవి మనుషులకు వ్యాపించకుండా అడ్డుకోవచ్చునని తెలిపారు. జంతువులు అనారోగ్యంగా ఉన్నట్లు గమనిస్తే తక్షణమే పశువైద్యులను సంప్రదించాలని సూచించారు. జంతువుల ద్వారా వ్యాధులు సంక్రమించకుండా ఉండాలంటే ముందస్తు జాగ్రత్తలు మరియు అవగాహన మాత్రమే రక్షణ అని కలెక్టర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, డిఆర్ఓ వసంత కుమారి, డిప్యూటి శిక్షణా కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీ కుటుంబానికి బీ.ఆర్.ఎస్ మండల నాయకుల పరామర్శ

**మాజీ ఏఎంసీ డైరెక్టర్ పట్టపురం ఏకాంతం గౌడ్**



పర్వతగిరి , జులై 6 ( వుదయం ప్రతినిధి )పర్వతగిరి మండలంలో మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఆదేశానుసారం మాజీ ఏ ఏం సీ డైరెక్టర్ పట్టపురం ఏకాంతం గౌడ్ , మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్ కొంకపాక గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి మాదాసి సుధాకర్ – శైలజ తల్లి కీ. శే.మాదాసి ఉప్పలమ్మ అనారోగ్య కారణంతో సోమవారం మరణించగా వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించినారు.
ఈ పరామర్శించలో స్థానిక సర్పంచ్ రాయబారపు రమ –దేవివివేక్, మాజీ ఎంపీటీసీ కరిమిళ్ల మోహన్ రావు ,
బిఆర్ఎస్ సీనియర్ మండల నాయకులు చీమల బిక్షపతి యాదవ్,గూడ నరేందర్, బొట్ల మధు, ఏనుగల్లు గ్రామ పార్టీ అధ్యక్షులు మాసాని వెంకట్, కొంకపాక గ్రామ అధ్యక్షులు మదూరి దేవేందర్, స్థానిక వార్డు సభ్యులు మాదాసి వరదరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కనీస మందులు అందక ప్రజలు ఇబ్బందులు.

**పేరుకు పెద్ద ఆసుపత్రి.**

**సమస్యలకు నిలయంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి**



నర్సంపేట వుదయం ప్రతినిధి జూలై 6. నర్సంపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పేదలకు అవసరమైన కనీస వైద్యం, మందుల పంపిణీ సక్రమంగా జరగడం లేదని ఏఐటీయూసీ రాష్ట్ర సభ్యులు గుంపెల్లి మునీశ్వర్ ఆరోపించారు. సోమవారం ఆసుపత్రిని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, నర్సంపేట డివిజన్‌తో పాటు జిల్లాలోని అనేక గ్రామాల నుంచి ప్రజలు మెరుగైన వైద్యం అందుతుందనే ఆశతో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నప్పటికీ, అవసరమైన మందులు అందుబాటులో లేక తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు. వైద్యులు రాసిన మందులు ఆసుపత్రిలో లేవని, బయట ప్రైవేట్ మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయాలని చెప్పడంతో పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఉచితంగా అందాల్సిన మందులు ఎందుకు అందడం లేదనే విషయంపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో మందుల నిర్వహణలో ఉన్న లోపాలను గుర్తించి వెంటనే సరిచేయాలని, ప్రజలకు అవసరమైన అన్ని రకాల మందులు, వైద్య సేవలు అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.
లేకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గుంపెల్లి మునీశ్వర్ హెచ్చరించారు.

# ప్రజాదివాస్‌లో 16 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ



భూపాలపల్లి జులై 06(వుదయం విలేకరి)భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 16 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

# ఓటర్లకు చేయూతగా హెల్ప్‌లైన్ డెస్క్ ఏర్పాటు.



పరకాల జులై 6 (వుదయం ప్రతినిధి): పరకాల సర్ కార్యక్రమంలో భాగంగా ఓటరు ఫారాలు నింపడంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పరకాల పురపాలక సంఘం 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి తన సొంత ఖర్చులతో హెల్ప్‌లైన్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు.ఇటీవల బీఎల్‌వోలు 9వ వార్డులోని ప్రతి ఇంటికి ఓటరు సంబంధిత ఫారాలను పంపిణీ చేశారు. అయితే వాటిని సక్రమంగా నింపడంలో పలువురు ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో చేనేత సంఘం సమీపంలో ప్రత్యేక హెల్ప్‌లైన్ డెస్క్‌ను ఏర్పాటు చేసి ఫారాల నింపడం, అవసరమైన వివరాలు అందించడం వంటి సేవలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు కాలనీవాసులు అభినందించారు.



## జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ శర్మ కు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేత

భూపాలపల్లి జులై 06(వుదయం విలేకరి)స్పెషల్ ఇంటెన్సివ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం బిఎల్ఓ సదయ్య, సూపర్ వైజర్ జితేందర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, ?కలెక్టర్ రాహుల్ శర్మకు ఎన్యూమరేషన్ ఫారాలు అందచేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ పోలింగ్ కేంద్రం 79 లో ఓటు హక్కు నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించి ఓటర్ల నుండి సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నూతన ఓటర్ల నమోదు, మరణించిన ఓటరు పేర్లు తొలగింపు, చిరునామా మార్పులు వంటి వివరాలను పకడ్బందీగా సేకరిస్తున్నారని ప్రజలు సహకరించాలని సూచించారు.ఈ ఎన్యూమరేషన్ ప్రక్రియను వంద శాతం విజయవంతం చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు.